## పోలింగ్‌కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు చేయాలి

◆ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్



తనిఖీలను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, నవంబర్ 18 : ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏరాృటు చేసి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం మంతటిగడ్డ, తాడూర్, మేడిపూర్ వద్ద గల సర్వేలైన్స్(ఎస్ఎస్‌టీ) బృందాల చెక్ పోస్ట్ తనిఖీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీ, జప్తులపై అధికారులకు పలు సూచనలు చేశారు. చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు పక్కాగా నిర్వహించాలని, నగదు, మద్యం, రాజకీయపార్టీల ఉచితాలు, తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. నగదుకు సంబంధించి రూ.50వేల కంటే ఎక్కువ రూ.10 లక్షలవరకు రసీదులు చూపించాలని, రూ.10 లక్షలు దాటితే సంబంధిత రసీదులు ఉన్నప్పటికీ నగదు, వాహనాన్ని జప్తు చేయాలని ఆదేశించారు. అంబులెన్స్‌లను సైతం తనిఖీ చేయాలన్నారు. అనంతరం రిజిస్టర్లు సంతకం చేసి, వాహనాలను తనిఖీలను పరిశీలించారు. అనంతరం తాడూరులో జూనియర్ కళాశాలలో కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయనవెంట తాసీల్దార్ ప్రమీల ఉన్నారు.

## పీహెచ్‌డీ సాధించిన యువకుడికి సన్మానం

తిమ్మాజిపేట, నవంబర్ 18 : పేదరికాన్ని అధిగమించి పీహెచ్‌డీ సాధించిన మండల కేంద్రానికి చెందిన యువకుడిని శనివారం ఎంఈవో శ్రీనివాసులు సన్మానించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కేంద్రానికి విష్ణును శాలువాతో సత్కరించారు. స్థానిక పాఠశాలలో చదివి ఉన్నత పట్టా పొందిన విష్ణు అందరికీ స్ఫూర్తిదాయకమని ఎంఈవో అన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం సత్యనారాయణశెట్టి, రమేశ్ పవార్, ఎల్లయ్య, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం




బిజినేపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



తాడూరు ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, నవంబర్ 18 : మండలంలోని ఆయా గ్రామాలు, తండాల్లో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గత తొమ్మిదేండ్లుగా తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకోసం అమలుచేసిన పథకాలను వివరిస్తూ గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గతంలోని ప్రభుత్వాన్ని అభివృద్ధిని పట్టించుకోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేసిందన్నారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు.

**తాడూరులో..**

తాడూరు, నవంబర్ 18 : మండలంలోని ఎంగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా సర్పంచ్ కృష్ణమ్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను చదివి వినిపించారు. చేసిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. ఎంజేఆర్ ట్రస్టు ద్వారా నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేద కుటుంబాల్లో పేదలకు అండగా నిలిచి పేద మహిళలకు మేనమామగా ఉండి వారికి పెండ్లిళ్లు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండల్‌రావు, తిరుపతిరావు, శ్రీశైలం, బాలయ్య, లక్ష్మయ్య, తిరుపతయ్యలు ఉన్నారు.

## ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సురేందర్‌రెడ్డి

తిమ్మాజిపేట, నవంబర్ 18 : మండలంలోని చేగుంట గ్రామంలో పేద ఇంట్లో జరుగుతున్న వివాహానికి గ్రామానికి చెందిన మారేపల్లి సురేందర్‌రెడ్డి శనివారం రూ.10 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఎమ్మెస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సువర్ణ వివాహానికి సాయం చేశారు. కార్యక్రమంలో చెన్నయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## కురుమూర్తికి బస్సుసౌకర్యం

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 18 : ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితమని డిపో మేనేజర్ దేవరాజు తెలిపారు. కురుమూర్తి జాతర సందర్భంగా శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి మాట్లాడారు. ఆదివారం రోజు కురుమూర్తి జాతర ఉద్దాలోత్సవం ఉన్నందున ప్రయాణికుల సంఖ్యను బట్టి స్పెషల్ బస్సులు నడుపుతామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నారాయణ, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నిల నిర్వహణకు సహకరించాలి

● అదనపు కలెక్టర్ సీతారామరావు

నాగర్‌కర్నూల్, నవంబర్ 18 : జిల్లాలో 2023 సాధారణ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అఖిల పక్షపార్టీల నేతలు, ప్రజలు సహకరించాలని జాయింట్ కలెక్టర్ సీతారామారావు అన్నారు. శనివారం వీసీ సమావేశం హాల్లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష పార్టీల నేతలతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాలలో ఈనెల 30న పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళీకరణ సజావుగా కొనసాగేందుకు సన్నద్ధమయ్యామని చెప్పారు. శాంతియుత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకునేందుకు ఓటర్లు ముందుకురావాలని తెలిపారు. జిల్లాలో వందశాతం పోలింగ్ జరగాలని చెప్పారు. అనంతరం ఈవీఎం, వీవీపాట్స్ స్టోరేజ్ భవనాన్ని పరిశీలించారు. బీఆర్ఎస్ వెంకటయ్య, సీపీఐ శివశంకర్, బీఎస్పీ రామకృష్ణ, టీడీపీ బాలకృష్ణ, వైఎస్ఆర్ టీపీ ఎండీ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈవీఎం, వీవీపాట్స్ స్టోరేజ్ డోర్ తెరిపించారు. అచ్చంపేట నియోజకవర్గం అక్సలరీ పోలింగ్ స్టేషన్స్‌కు 11 కంట్రోల్ యూనిట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా ఈవీఎం బాక్స్‌లు, 13వీవీపాట్స్‌ను మంజూరు చేశారు. కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ కీర్ అలీ, అమ్రాబాద్ తాసీల్దార్ శ్రీకాంత్, డీటీ అశోక్ పాల్గొన్నారు.



వీ.వీ ప్యాట్లను పరిశీలిస్తున్న అధికారులు


**Form C-1**

**(For Candidate publishing in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Guvvala. Balaraju S/o Guvvala Ramulu, H.No.20-191, Teachers Colony, Achampet, Nagarkurnool District - 509375.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **LEGISLATIVE ASSEMBLY ELECTIONS (MLA)**

Name of Constituency : **82 - ACHAMPET (SC)**

I **Guvvala. Balaraju** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl No. | Pending criminal cases | | | |
|---|---|---|---|---|
| | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
| 1) | JUNIOR CIVIL JUDGE CUM JFCM AT ACHAMPET | CC.No. 262/2022 Date 23-11-2022 | Pending | 323, 447, 504 R/W 34 I.P.C allegations of voluntary, trespass and provocation in furtherance with common intention |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Note:-** **(i)** Details should be given separately for each case in separate rows.

(ii) The matter in newspapers should be in font size of at least 12.

*Sd/-* **GUVVALA. BALARAJU** M.L.A.

(82 - ACHAMPET (SC) CONSTITUENCY)



**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**HOUSE FOR SALE**

★ **New House for Sale: 2BHK,** Shadnagar, Bypass Road, 140 Sq.yards, Ready to move @ 46,00,000/-. Ph: 7780577647.
NT-314413

**PLOT FOR SALE**

★ **EMI Plots in Jadcherla, MUDA Approved** Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**LAND FOR SALE**

★ **Clear Title Dry Agricultural Land** Two Acres for Sale: Pothepally Village, Veldanda Mandal, Kalwakurthy Division, Nagarkurnool District. Single Payment Transaction. No Brokers, Serious Buyers with available funds may send their offer on Whatsapp. Documents will be shown to short-listed Buyer. Contact: 8712202596.
NT-95601

**To Book your Classified 4 lines Advt**

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

*For Advertisement Enquiry Please Contact...*

9182777641
9182777654
9182777794

**KIDNY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707